# స్వతంత్ర్య సమాగమనం

శ్రీ దేశరాట్-వి-రాట్

'15 నుండీ ఇన్స్టిట్యూట్ నాలుగురోజులు బంద్! బంద్! గుడ్ బై టు రాజమండ్రీ' రాధాకృష్ణరావు షెల్ఫులో టెక్స్టుబుక్స్ పారేసివచ్చి కూచున్నాడు ఎదురుగా కుర్చీలో—

'ఠ్యం? ఏవిటి సంగతీ?' అని ప్రశ్నించాను నేను.

'ఠ్యం ఏఁవిటి! హుమ్, గదిలోంచి ఇవతలికి రాకుండా కాళ్ళుముణుచుకుని మూలుగుతూవుంటే ప్రపంచ చరిత్ర ఎలా తారుమారయిపోతోందీ, ఎన్నెన్ని అద్భుతసంఘటనలు అలాఅలా నిమిషానికొకాటి వంతున జరిగిపోతోందీ, నీకేమీ తెలియదు. మాటికీ నువ్వు కొత్తగానే మాటాడతావు' అని ఎగతాళి చేశాడు రాధా...నన్ను.

'నిజమే—నేను ఈనిముషంలోనే కొండదిగి వచ్చిన కోతిన్ని....జరిగిందేమో - చెప్పకూడదూ—నసక్క?...ఠ్యం, ఇన్స్టిట్యూట్ బిల్డింగు కూలిపోయిందా?'

'ఇల్లై.'

'ఎవడైనా మహామహుడు మరణించాడా?

'అవాచ్యాలు పలక్కు. మహామహులేకాదు-గోదావరిగట్టు దోమల్లో ఒకటికూడా మరణించలేదు.' అన్నాడు రాధా...

'అవును, మ్యునిసిపాలిటీ వున్నచోట అవి మరణించవు. కాగా అసంఖ్యాకంగా పెరుగుతుంటవి. మరి, ఇన్స్టిట్యూట్ మాత్ర ఎందుకో! కుర్రాళ్ళు హర్తాళ్ చేస్తున్నారా?' అడిగాను నేను.

ఏ'కొత్త ఉద్యమమూ బయల్దేరందే' రాధా... జవాబు చెప్పాడు.

నాకేం రాధాకృష్ణరావు కప్పగంతు మాటల లోతు అవగాహన కావుండావుంది. నేను మొద్దుని. ఒకసారి చెప్పినంతలో తెలుసుకునే, ఊహించుకునే శక్తి నాస్తి. అంచాత నాకు ప్రతీదీ విడమర్చిచెప్పి బుర్ర కెక్కించాలి. ఇంతకీ రాధాకు... తెలిసిన విషయం నాకు తెలవకపోవడం నాదే తప్పు. కాదన్నా అది పొసగదు. నిన్న మధ్యాహ్నంనుండీ నాకు వచ్చిన తలనొప్పిది...ఉష్ణానిది...ఇన్స్టిట్యూటుకి సమర్పించిన నా స్వదస్తూరీ శెలవు చీటీది.

రాధా...నాకు తలకెక్కించడానికి చాలా గింజుకున్నాడు. చివరకి: స్వాతంత్రమయ్యా మహానుభావా!' అని కొస్త శ్రుతి అందించాడు.

స్వాతంత్ర్యం అన్న పేరు—బహుశా నేను పుట్టిందగ్గిర్నుంచీ, పరంపరగా వింటూ వస్తున్నాను. కొన్నాళ్ళు స్వాతంత్ర్యాన్ని ఎక్కడో దూరస్థలంలో ఖననంచేశారని వినికిడి. ఖనీభూతమైనా అది కొన, ప్రాణాలతోనే వుంటున్నదని తాజావార్త. రిపబ్లిక్ సీరియల్సులో గుప్తధనాన్ని సంపాదించడానికోసం రకరకాలయుద్ధాలు జరిగేమాదిరిగా పాతబడ్డ మన స్వాతంత్ర్యాన్ని బయటికి తీసుకురావడానికి పోరాటాలుజరిగేవి. వాటిలోఎప్పుడూ ఒకపక్షమే తాత్కాలిక విజయాన్ని పొందుతున్నా మళ్ళీ రెడ్డొచ్చాడు మొదలెట్టు మన్నట్టు పోరాటపు నిప్పుతునకలు ఎగురుతూనే వుండేవి. ఆ స్వాతంత్ర్యంగూర్చే కాబోలు రాధాకృష్ణరావు అంటున్నది.

'సాతంత్ర్యం రాకుండాపోయిందా?' దుఃఖంతో ఇన్స్టిట్యూట్ తలుపులు మూసుకున్నవేమోనని నాతలంపు. మహాత్ముణ్ణి ఇతమరోమారు బంధించి వుంటారు. వర్కింగ్ కమిటీ ఖైదులో సమావేశపరచబడి వుండొచ్చు. ముస్లింలీగ్ అతి సరిక్రొత్త మడత పేచీ దొకదాన్ని విసిరి వుంటుంది.

'స్వాతంత్ర్యం వచ్చిందంటే ఇంత సాగదీస్తావేం? తెల్లవారితే ఇండియా, ఇండియా అంతా ఉత్సాహంతో నిండిపోతుంది. సభలూ, సమావేశాలూ, ఉత్సవాలూ...కంపు రాజమండ్రి వంటిదే

కళ్యాణ తోరణాలు కడుతూవుంటే...అన్నాడు రాధా...

ఇది నాకు తెలియని వింతే. నేనిప్పటిదాకా బజారువంకకి పోయివుండలేదు. బజారు నా వంకకీ రాలేదు.

ఏది ఏమైనా స్వాతంత్ర్యం వచ్చేస్తోన్నది—అనే అంటున్నాడు రాధా...14-15 అర్ధరాత్రినట, రాక! ఏదిశలో...

'స్వాతంత్ర్యం వచ్చేదెల్లా?' అడిగాను నేను. రైలా, బస్సా, ఎయిర్ మెయిలా? అన్న సందేహం పుట్టి.

వచ్చేది జాతీయ స్వాతంత్ర్యమే అయితే అది పరాయిదేశ ప్రయాణ సాధనాలమీద వచ్చినా రాదు మోటారూ, సైకిలూ సైతం దానికి వర్జ్యవే. ఇవి తప్పిస్తే ఇక ప్యూర్ కంట్రీ కార్టుమీదనే ఎక్కి రావాలి మన స్వాతంత్ర్యం.

అందుకు రాధాకృష్ణరావు అవంతా ఒప్పడు. 'మెయిలెక్కి వుదయానికి రాజమండ్రీ చేరుతుం'దని అతని వాదన.

ఇక్కడి ప్రజలేమో స్వాతంత్ర్యానికి చక్కని ఎదురుకోలు సన్మానమివ్వాలని బహు తాపత్రయ పడుతున్నారు గాని నేనది జరుగనివ్వను. ఏమంటే స్వాతంత్ర్యం గోదావరిఒడ్డున దిగిపోతే విశాఖ కెక్కడిది? అక్కడి ప్రజలకు వుత్సాహం వుండదు. మలమల మాడిపోతారు. వారూ స్వాతంత్ర్యాన్ని సత్కరించడానికి సమాన భాగస్వాములే. ముందు వారే స్వాతంత్రాన్ని చూసి మురియాలి. నేను తీరుస్తాను వారి ఆముచ్చట.

రాధాకృష్ణరావుతో అన్నాను నేను: 'స్వాతంత్ర్యం రాజమండ్రిలో కాలుమోపదు. మెయిలు గోదావరి స్టేషనులో ఆగీఆగడమే తరవాయి: విశాఖకి తన్నుక పోతున్నాను జాగ్రత్త!'

మాటలు వింటున్న మణిభూషణం మొహం పాలిపోయింది. ఆయన రాజమహేంద్రవర పుర నివాసి. అదే నగరానికి నేను కొత్తగా చేరిన ప్రవాసిని.

'చూదాం' అనబోయాడు మణిభూషణం.

'చూసేదేమిటి! తన్నుక పోతోవుంటే మీరుచేస్తున్న ఈహంగామా అంతా ఎందుకూ పనికి రాకుండాచేసి పారేస్తాను. మీ సభలూ, సమావేశాలూ ప్రారంభమయ్యే వేళకి స్వాతంత్ర్యం చల్లగా ఇక్కణ్ణుంచిజారిపోతుంది. కాసుకోండి' అని బెదిరించాను.

ఇందుకోసం నేనింతకుముందే ఓ సర్వోత్తమమైన ప్రణాళిక ఒకటి సిద్ధంచేసి వుంచాను. దాని ప్రకారం నేచేయదలచిన కార్యక్రమం మెయిలురాకకి పూర్వమే ఎనిమిదిన్నరకి గోదావరిస్టేషనుకి నేనూ రాధాకృష్ణరావుకలిసిపోక. ౨. కొంత సేపటికి మెయిలువస్తుంది. జాగుసేయక ఇద్దరమూ టిక్కెట్లుకొనుక్కుని స్వాతంత్ర్యం ప్రయాణిస్తున్న పెట్టెలో ఎక్కడం. 3. స్వాతంత్ర్యం అక్కడ ప్లాట్‌ఫారంమీద దిగడానికి ప్రయత్నంచేస్తుంది. దిగనీకుండా అడ్డుతగిలి మెయిలు కదిలేదాకా దాగుడుమూత లాడటం: ౪. మెయిలు ఎప్పటికేనా ఒకప్పటికి కదలక తీరదు. ఇఖ స్వాతంత్ర్యం అంతా మాదే.

అట్లానే చేశాం-15 తేది ఉదయాన...రాధా నేనూ, స్వాతంత్ర్యాన్ని సుతరామూ రాజమండ్రిలో దిగనివ్వనేలేదు.

కేకలు వేస్తున్నారు ప్రజలు. స్టేషను చుట్టూ గుంపులు గుంపులు గా మూగి, స్వాతంత్ర్యాన్ని వారికి విడిచేయమని కావచ్చు. ఆకేకలికి ఏమాత్రమూ చెవినివ్వవద్దని రాధాకృష్ణకి ఓసారి హెచ్చరించాను.

మెయిలు కదిలి, పోతున్నది.

స్వాతంత్ర్యం పెట్టె: పెట్టెనిండా రాధాకృష్ణరావూ, నేనూ ఇద్దరమే కాక మావలె స్వాతంత్ర్యముతో సహాగమిస్తున్న పురుషోత్తములు చాలా మంది వున్నారు. అందరిచేతుల్లో స్వాతంత్ర్యోత్సవ సంచికలు—పలురకాలవి...రంగులముఖచిత్రాలతో, మువ్వన్నె పతాక ముద్రలతో-వస్తున్న స్వాతంత్ర్యానికి

అందులో కొన్ని అశ్రు నీరాజనాలు... కొన్ని సువర్ణ స్వాగత పత్రాలు.

చదవడానికైతే పుట్టిందిగాని, స్వాతంత్ర్యాన్ని తస్కరించే గాథరాలో ప్రతులుకొనడం మరచి పోయాం.

రాధాకృష్ణ వాకొరకు ప్రాణత్యాగం చేసే వాడికిమల్లే అవుపించాడు. చురుగ్గా, చొరవచేసి, పత్రికల్ని బెడ్డింగులోకుక్కి మూటకడుతున్న ఒకాయన్ని చదవడమయ్యిందేమో...ఆంధ్రప్రభ ఓ మారిలా ఇస్తారా?' అని చేయిజాపాడు.

'సారీ ప్లీజ్'—'బెడ్డింగులో మూట కట్టేస్తున్నాను స్మా, మరి బయటికి తీయజాలను' అన్నట్టు పెదిమెవిరిచి, సిగిరెట్టుముట్టించుకున్నాడు- ఆవ్యక్తి.

అవును—మేం స్వాతంత్ర్యంతో సహగమిస్తున్నాం. ఆసంగతి మరిచిపోకూడదు. ప్రవేశించింది అంతా స్వాతంత్ర్య వాతావరణం. ఇక్కడ ఎవడి చిత్తం వాడిది.

ప్రక్కఇండియన్ ఎక్స్ప్రెస్తో విసురుకుంటూన్న నూటాయనన్నా 'పోనీచదవండి!' అని రాధాకృష్ణని దయదలిచి అందియలేదు.

రాధాకృష్ణకి కోపం తారాజువ్వలాగా పొడుచుకువచ్చింది. 'మరుచటి స్టేషనులో మనమే కొందాములే' అని ఓదార్చాను—ప్రియస్నేహితుణ్ణి.

'హిందూ...ఇండియన్ ఎక్స్ప్రెస్...ఆంధ్రప్రభా... ఆంధ్రపత్రికా...' రాగాలాపన చేస్తూ పత్రికలమ్మే కుర్రవాడు...

'ఏయ్ ఆంధ్రప్రభ వెల ఎంత?'

'ఎనిమిదణాలండి!'

'ఆంధ్రపత్రికో!'

'ఆరణాలు—'

'అఖ్ఖర్లేదు పో' తిరిగి వచ్చేశాడు రాధాకృష్ణ. 'మనం ఇవ్వాళ పత్రిక ఏదీ కొనవద్దు. బాయ్కాట్ చేద్దాం'అని శపథంచేశాడు నాముందర...విసుగుతో.

'ఏం, శేరం కుదరలా?'

'కుదరకపోబట్టే కొనడం మానేశాను. నాలుగణాల పత్రిక ఆరణాలంటే ఎవడికొన్నాలి? ఆ డబ్బుపెట్టి బీడిపప్పు...రోస్టు చేసింది కాస్త కొనుక్కుంటే మరుచటి స్టేషంవాకా ఒక్కొక్కటీ నవులనన్నా నమలవచ్చు. జర్నలిజంలో కూడా అధిక లాభాలూ, బ్లాక్ మార్కెటింగూ తలెత్తినవాడు స్వాతంత్ర్యమే నంటావా, కొంపదీసి!'

కాదనడానికీ, ఔననడానికీమధ్య నేనెవణ్ణి? —కోన్కిస్కాయ్ని, ఏదో అందరూవస్తున్నదంటూ వుంటే అవునుకొమోసు అనుకుంటున్నాను. అందరూ కలిసి రాలేదనుకున్ననాడు నేనూ రాలేదనే అనుకుంటాను. అందాకా నేను మాత్రం పరీక్ష చేసి చూశానా? అది శవమునో కాదో...అయితే మటుకు స్వాతంత్ర్యంతోనే సహగమిస్తున్నాను. నేను...వీలయితే విశాఖచేరలోపల నిజమేమిటో విమర్శించి తెలుసుకోడానికి ప్రయత్నిస్తాను. అందుకు నాకు టైం...దయచేయాలి.

'గ్రాంటెడ్!'

మెయిల్ శరవేగంతో పారిపోతూంది. దాన్ని ఆకలితో భగభగ మండిపోతున్న నా 'బెల్లీ'యే 'ఇంజ'నై నడుపుతున్నదేమో అని నా కనుమానంచే. ఏమంటే ఉదయాన సంతృప్తిగా ఫలహారం (కాఫీ, ఇడ్లీలవంటివి[?]) స్వీకరించలేదు. స్టేషన్లలో బండి ఆగినప్పుడల్లా అమ్మకానికి వస్తున్న 'చా'ని 'ఛాఛా' రవంతసైతం తాగడానికి నా మనసొప్పకుండా వున్నది. అయినా నాచేత బలవంతాన 'చా' తెప్పించి తాగించాడు రాధాకృష్ణరావు.

ఇంకా నాలుగ్గంటల పర్యంతం ఇందులోనే కూర్చుని జీవంలేని పారిపోతున్న చెట్లవంక చూడాల్సింది—మా ఇద్దరికీ... నేనైతే వాటి తదేక సందర్శనవల్ల కలిగిన బాధని భరించలేక కళ్లుమూసుకో నిశ్చయించుకున్నాను ఒక గడెసేపు.

కాని...నిముషాలు నన్ను [?]గ్రాం తీసికో నివ్వందే.

అకస్మాత్తుగా అయిన పెట్టెల చప్పుడు నా రెప్పల్ని అంతలోనే ఒక్కసారిగా తెరిపించింది. చూదును కదా! ఒక ముస్లిమ్ సోదరుడితో... నా హిందూ సోదరుడు ముష్టియుద్ధానికి సన్నద్ధుడవుతున్నాడు.

'పెట్టె తెరువు!'

'నే తెరవను.'

'తెరవ్వా'

'ఎందుకు తెరవాలో ముందు చెప్పు. ఆ తరవాత అవసరమైతే తెరిచి చూపిస్తాను.' ముస్లిమ్ సోదరుడు మండిపడుతూ జవాబిచ్చాడు

'అందులో ఏముంది?' అడిగాడు స్వతంత్ర హిందువు!

'ఏమీ లేదు—బట్టలున్నాయి.'

'కావు. అందులో రేషను బియ్యం వున్నట్టున్నయ్. తీసి చూపించు.'

'నువ్వెవడివి, చూపించమనటానికి!'

'నేనా, నే నెవణ్ణయితే నీ కెందుకూ...తీస్తావా? తియ్యవా?'

'నే తియ్యను.'

'పద స్టేషనుకి! అక్కడ పొగరణుస్తాను.'

'నే రాను.'

'రావు కదూ! కాని' దిగి వెళ్ళిపోబోయాడు హిందువు.

అతని మాటల వరసబట్టి చూస్తే రేషనింగ్ డిపార్టుమెంట్‌లో బంట్రోతు గారయి వుండవచ్చు. కోపిష్ఠిలాగా వున్నాడు.

'ఏమండోయ్! బంట్రోతు గారూ! వెళ్ళకండి! వెళ్ళకండి! ఇలా రాండి! అతనే చూపిస్తాడు...


దీపావళి!

- ఆకర్షణకూ
- మన్నికకూ
- తక్కువ ధరలకూ

ప్రసిద్ధిచెందిన
మా అందమైన చేనేత
చీరలూ, పంచలూ
వగైరా కొని దీపావళి పండుగను
ఆనందముగా కొనియాడండి.



Palni Sourashtra Weavers' Co-operative Production & Sale Society, Ltd.,
PALNI (S. INDIA)

పెట్టెతీసి. ఏఁవిటయ్యా! నీకీబిగువంతా అధికారంతో వచ్చి అడుగుతున్న మనిషి నెదురుకుంటున్నావు? అతగాడుపోయి స్టేషనులో రిపోర్టుచేస్తే అప్పుడేమవుతుంది నీ పని? ...జరిగిం దేదో జరిగిపోయింది. ఇప్పుడన్నా పోనీ విప్పి చూపించు. తనిఖీచేసి, అతని దారిని అతను పోతాడు. అదీకాక, అందులో వున్నవి ఏవో బట్టలే కదూ! ఆ మాత్రానికి నీకు భయ మెందుకూ?' మధ్యవర్తిత్వం వహించడానికి పూనుకున్నాడు మాలో కూర్చున్న ఒక మనిషి. ఆయన్ని నే నెరుగుదును.

పెద్దమనిషి: ఆయన ఇప్పుడిప్పుడు సంఘంలో చాలా గౌరవనీయుడుగా పరిగణించబడుతున్నాడు. ఈ మధ్య నే...లో నాల్గంతస్తుల మేడ ఒకటి కొత్తగా కట్టించుకుని స్వయం కాపరంచేస్తున్నాడు. అంతకుముం దాయనకో బట్టల షాపు వుండేది. అందులో ఎన్నడూ ఎవ్వరూ కాలుపెట్టేవారే కాదు. అట్టి ఆయన్ని లక్ష్మీవలచింది ఈమూ డేళ్ళలో. చటుక్కున ధనవంతుడూ, పెద్దమనిషీ అయిపోయాడు. తగూలు తీర్చడంలో బహు నేర్పరి.

'పెట్టితియ్!' అనివచ్చి నిల్చున్నాడు మళ్ళీ హిందువు.

ముస్లిమ్ పెట్టెతీసి చూపించాడు.

'ఏయ్! బియ్యంవున్నయ్యే!' హిందువుగర్జించి గంతువేశాడు.

'వున్నవయ్యా.-వున్నవి... బియ్యంవుంటే?'

'పద స్టేషనుకి! కిందికి పెట్టె దించు.' గొళ్లెం పట్టుకులాగారు బంట్రోతుగారు.

ఏఁవిటా జబరదస్తీ? పెట్టెనిముట్టుకోకు తెలిసిందా?'

--'రైల్లో నిన్నెవరు తెమ్మన్నారు... బియ్యాన్ని?'

'ఏం, బియ్యం తేకూడదా ... రైల్లో? రెండు శేర్లదాకా తీసుకురావచ్చు.'

'ఇవి నాలుగు శేర్లుంటాయ్.'

'వుండవు. నీదిక్కున్నదగ్గిర పోయి చెప్పుకో' ముస్లిమ్ హిందువుకి సరుకు ఒప్పగించడు. తాకనివ్వడు.

బంట్రోతుగారు పరుగున అవతలి కండుకో వెళ్ళిపోయారు.

పెద్దమనిషికి తగూ తాను తీర్చాలన్న ఉద్దేశం పొడమింది. లేచి నిల్చుని ముస్లిమ్ పెట్టెలోకి వంగి చూశాడు.

'ఊరుకోవయ్యా! బియ్యం నాలుగుశేర్లకన్నా హెచ్చేవుంటవి. తప్పుచేసి ఇంకా దబాయిస్తున్నావు! అని గడ్డిపెట్టాడు.

'నైబాబా ...ఊరువదిలి పిల్లలతో పోతున్నాను. ఇవిలేకపోతే ఎలాగంజి కాచుకోవడం? అంతా మల మల మాడి పోతాం' అన్నాడు ముస్లిమ్...అతి వినీతంగా.

ఆయుర్వేద వైద్యనిలయం - వారి

"లుకోరియా క్యూర్"

అద్భుత కుసుమరోగ నివారిణి.

స్త్రీలకు తరుచు సంభవించు శ్వేతరక్త ప్రదరరోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని 10 సం॥ అనుభవముచే చెప్పగలుగుచున్నాము. ఇంకను దీనిని సేవించుటవలన ఇతర గర్భాశయ వ్యాధులను కూడ నిర్మూలించి వంధ్యత్వమును తొలగించును. అనేకమంది దీర్ఘరోగులకు వాడి గుణము కనుగొనబడిన ఆయుర్వేద ఔషధము.

90 మాత్రల ప్యాకెట్లు—వెల రు. 2-8-0.

ప్యాకింగు పోస్టేజి అదనము.

ఆయుర్వేద వైద్యనిలయం

రామానాయుడుపేట, మచిలీపట్నం.

అన్ని మందుల షాపులలోనూ దొరకును.

'ఆసంగతి మొదటే చెప్పకూడదూ... ఎందుకీ యుద్ధం? అంతా బలేమంచివాడివి!'

అతని బీబీకూడా అతనికదే గడ్డి తినిపించింది. పిల్లలూ తిట్టినారు.

సాధారణంగా ముస్లిమ్ స్త్రీలు బయట సంచరించడం అరుదు. అట్టిది ఆముస్లిమ్ సకుటుంబంగా తనస్త్రీ ఘోషానియమాన్ని కూడా పాటించక రైల్లో ప్రయాణిస్తున్నాడంటే అతన్ని నిరుపేద అనేఅనాలి. ఆవిషయం అతని ముగ్గురు బాలబాలికల్లోనూ సువ్యక్తం అవుతున్నది. వారికి చినిగిన గుడ్డలుతప్ప వేరేవీ లేవు. అల్లాగే అలంకారాలు.

ముస్లిమ్ వెంటతెస్తున్న సామగ్రి బోలెడు. వంటపాత్రలూ, చీపిరెకట్టలూవంటివి కూడా అందులోవున్నాయి. ఇలా ఎందుకు పోతున్నాడో... ఎచటికి పోతున్నాడో—అనూహ్యం...

'ఎవరయ్యా... ఈ పెట్టెలో బియ్యంతో పోతున్నది? చెప్పరేం?' అన్నాడు బంట్రోతు వెళ్ళి తోడ్కొని తెచ్చిన ఆఫీసరు మహాత్ముడు.

'అల్లదిగో బాబూ!...ట్రంకుమీద తిష్ఠవేసు కూర్చున్నాడే... ఆయనే... ఆ ముసల్మానే... అతనికి బహు కండకావరంగా వుంది. తమనికూడా తిట్టాడండీ.' బదులుచెప్పాడు నౌకర్.

'ఏమయ్యా! నిజమేనా?'

అల్లామీద ప్రమాణంచేసి చెప్తాను బాబా! ఆయన నిలువు నిలువంతా దగుల్బాజీ. అధికారుల్ని నేనెందుకు తిడతాను చెప్పండి! నేనూ గవర్న

తంతి: "మహల్"
తిరుచినాపల్లి.

Tel: "MAHAL"
TRICHY.

ఒరిజినల్ తాజ్ మహల్ రంగూన్ డైమండ్సు



రిజిస్టర్డ్ నంబర్ 6133

మావద్ద ఒరిజినల్ రియల్ రంగూన్ వజ్రాలు, ఉంగరములకు ఉపయోగపడు రంగూన్ ఫ్యాన్సీ రంగురాళ్లు, పారిజాతమ్, నీలం, లెమన్, ఏక్వామెరినా, అలెగ్జాండ్రా, పచ్చ, పసుపువచ్చ, నారింజరంగు వజ్రాలు చవక ధరలకు దొరకును. ధరలు తెలుపు క్యాటలాగు ఉచితము. వివరాలకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.

ఏ. అబ్దుల్ కరీమ్‌సాహెబ్ సన్స్

జ్యూయలర్స్

పెద్దబజారు. : : తిరుచినాపల్లి.

మెంటు నౌకరీ చేస్తున్నాను. నాకాపాటి మర్యాద తెలీదూ. ఏదో పిల్లలు ఏడుస్తున్నారు...కాస్సేపు ఆగవయ్యా! తీసి చూపిస్తాను పెట్టినీ' అంటూవుండగానే అయ్య మీవద్దికిపోయి రిపోర్టుచేశాడు. కావలిస్తే ఇప్పుడు విప్పిచూడండి బాబా! గులాం కాదనడు.' అని ప్లేటుమార్చాడు ముస్లిమ్.

'ఇదంతా నాకఖర్లేదు: నేనడిగింది ముందు చెప్పు. అందులో బియ్యం వున్నవా...లేవా?' ఆఫీసరు ముందుకేగాడు.

గొల్లుమన్నది ముస్లిమ్ సంతానం...ముందేమి జరుగనున్నదో...అన్న భయంతో.

'అయ్యా! ఆఫీసరుగారూ!' ఇటు మొహం తిప్పి పెద్దమనిషిని చూశాడు ఆఫీసరు.

'క్షమించి ఓసారిటువస్తే నేనుకొంత మీతో మాటాడాల్సుంది. రావయ్యా! సాహెబ్! నువ్వూ ఇలారా!' పెద్దమనిషి, కంపార్ట్ మెంటులోంచి తానే ముందుదూకి ప్లాట్ ఫారంమీద నించున్నాడు. త్వరలో ఆఫీసరూ, ముస్లిమూకూడా అక్కడికే వెళ్ళారు.

తగూ నిమిషంలో తెగిపోయింది. ముస్లిమ్ మనీపర్సు సవరించుకుంటూ యథాస్థానంలో వచ్చి కూచున్నాడు.

"ఇకనైనా ఎవరితోనూ కొట్లాడకుండా వెళ్ళు. తెలిసిందా?...ఇప్పటికీగండం ఎల్లానోగడచిపోయింది. మళ్ళీ నువ్వు మామూలుపద్ధతికే దిగావంటే జైలుకు వెళ్ళక తప్పదు. నీ తెలివితక్కువకి నీభార్యా బిడ్డలూ ఏడవాల్సి వస్తుంది.' అని బుద్ధిచెప్పాడు పెద్దమనిషి. విజయచిహ్నంగా ఓచిరునవ్వునవ్వాడు.

మెయిలు పునఃపరుగుచ్చుకుంది. ముస్లింట్రంకులోని బియ్యం జప్తుకాబడలేదు. అధికారి అనురాగంతో విడిచిపెట్టాడు.

'ఏమిటి జరిగిందవతల?' అని పృచ్ఛిస్తున్నా లోకజ్ఞానాన్ని పుస్తకాల్లో చదవబోతున్న యువకుడొకడు.

నైబాబా! అతగాడు ఆఫీసరుట. తిండికీ వుద్యోగిఅంట! 5 రుపియాలిస్తేగాని విడిచిపెట్టనన్నాడు. ఆ బడాఆద్మీ ఇప్పించేశాడు. హంకైసామర్జానా?...ఇతగాడు అడ్డురాకపోతే వాణ్ణిచంపేసివుందును!'

ఇదంతా పరాకున వింటున్న నామనసులో ఓకిలింత పుట్టుకు వచ్చింది. 'నిజంగా నువ్వన్నట్టే మాట పొల్లులేకుండా స్వాతంత్ర్యపు శవంమాత్రమే వచ్చిందోయ్ రాధా...అన్నాను.

అందుకు రాధ 'అవును నిజమే — మనం శవమని గుర్తించలేక ఇంతదూరమూ తోడ్కొని వచ్చాం. శవతుల్యమైన స్వాతంత్ర్యం బిర్రబిగుసుకుపోయిన మెళ్ళోనే ఎంతో ఖర్చుచేసి పూలమాలికలు వేశాం. చంకలు గుద్దుకొన్నాం. దీన్నిచూసి విశాఖ ప్రజలు మురిసిపోతారనుకున్నాం. కాగా ఇక్కడికీ స్వాతంత్ర్యం ఉత్తశవమని బాగా నిర్ధారణ అయిపొయ్యింది. ఇక బండి దిగరా! దాన్ని అట్లానేపోనీ దిగంతాల్లోకి. ఎవరో పుణ్యాత్ములుతీసి, తగలెట్టేస్తారు. మనకిమాత్రం వద్దు మహానుభావా! ఈరకపు స్వాతంత్ర్యం!' అన్నాడు. దిగిపోయాం మేమిద్దరమూ—స్వాతంత్ర్యపు శవంతో సహగమన ప్రణాళిక యావత్తూ తుణ్ణంగా చింపుకుని.

శవం మెయిల్లో వుండిపోయింది.


## కథాంజలి

విడిప్రతి 0–3–0

సంవత్సర చందా 3–4–0

(ప్రత్యేక సంచికలతోసహా)